# శ్రమ మరియు ప్రోత్సాహంలో క్రైస్తవుని సహవాసం

## (Christian's Fellowship of Suffering and Encouragement)

**లేఖన భాగం:** 2 కొరింథీ. 1:3-11.

### ఉపోద్ఘాతం

ఈ పాఠం యొక్క పేరు నేటి ప్రస్తుత బటన్స్ మరియు పిల్స్ అనే అత్యాధునిక ప్రపంచానికి విరుద్ధముగా ఉంది. ఒక బరువు కదల్చబడాల్సిన అవసరం ఉంది; ఎవరో దానిని ఎత్తి కదల్చడానికి ఒక యంత్రాన్ని తయారు చేసారు. అదొక వేళ చిన్న బరువైనా, మనం చిన్న యంత్రాన్ని కొనుక్కోవచ్చు. పెద్ద బరువుల కోసం ఇప్పుడు మనం హైడ్రాలిక్‌తో పనిచేసే యంత్రాలను, ఎర్త్‌మూవర్స్‌ను కలిగియున్నాం. దీని వలన పని చాలా తేలికగా జరుగుతుందనిపిస్తుంది. లేదు, లేదు ఈ చిన్న బటన్స్ మీరు ఒక్కసారి నొక్కితే చాలు. సరే, ఇది శ్రమలేని పనిగా కనబడుతుంది; ఆ ప్రొక్లెయిన్ క్యాబిన్ గనుక ఎయిర్ కండిషన్‌తో మరియు స్టీరియో సౌండ్‌తో ఉంటే నేనే దానిని తీసుకుంటాను.

ఆ బటన్స్ నొక్కడాన్ని బట్టి మీరు నొప్పిని అభివృద్ధి చేసుకున్నారని చెప్పారా? చాలా విచారం, మీరు డాక్టరు గారి దగ్గరికి వెళ్లండి. అప్పుడు డాక్టర్ గారు అడుగుతారు: నొప్పి ఎక్కడ ఉంది? డాక్టర్ గారూ ఇక్కడేనండి నా చూపుడు వేలు గోరుకు మొదటి కణుపుకు మధ్యలో నొప్పిగా వుంది. సరే, ఈ హాలు క్రింద ఉన్న ల్యాబ్‌కి వెళ్లి అక్కడ నుండి ఎలివేటర్ మీద ఎక్స్‌రే కోసం వెళ్లండి, రేపు చూద్దాం. ఈ లోపుగా వీటిలో రెండు మాత్రలను ప్రతీ నాలుగు గంటలకు ఒకసారి వేసుకోండి. నొప్పి అలాగే ఉంటే ఈ మాత్రలలో ఒకటి పనిచేస్తుంది. తర్వాత రోజు, ఇదొక అరుదైన జబ్బు అని డాక్టర్ గారు చెప్తారు. క్రొత్త నొప్పిని గూర్చి ప్రకటించడానికి ఎదురుచూస్తున్న ల్యాబరేటరీలోని పరిశోధకులు డాక్టర్ గారు మర్మంగా చెప్పిన దానిని విన్నారు.

తర్వాత రోజు వార్త; వేలి నొప్పికి మాదగ్గర క్రొత్త మందు ఉంది! దుష్ప్రభావాలు: ఈ మాత్ర వలన వేలి గోళ్ళు పోవచ్చును, వేళ్ల కణుపులు గట్టి పడవచ్చును. బహుశా, వేలి గోర్లు మరియు కణుపులకున్న రోగాల కోసం ప్రత్యేకమైన నిపుణులు ఉంటారు. వారు ప్రత్యేకమైన ఔషధ పర్యవేక్షణ చేస్తారు - ఆ మాత్రలు (పిల్స్) చాలా ఖరీదైనవి.

### పాఠం

ఈ పాఠం యొక్క పేరు క్రింద బటన్స్‌తోను, పిల్స్‌తోను నింపబడిన ప్రపంచ సంస్కృతిలో ఒక సంఘం సువార్తీకరణ చేయడం మీరు ఊహించగలరా? ఉపదేశకుడు, బోధకుడు మరియు అపొస్తులుడైన పౌలు యేసుక్రీస్తు చేత అకయకు పంపబడి, చేయగలిగాడు, చేశాడు. "ఎలాగైనా నొప్పిని తప్పించుకోవాలనే" మన సంస్కృతిని బట్టి, మన పాఠ్య భాగాన్ని మనం బాగా అధ్యయనం చేయాలి. శ్రమ మరియు ప్రోత్సాహం అనేవి దేవుని సంఘమందలి సహవాసంలో సారాంశంగా ఎలా వున్నాయో అర్థం చేసుకోవడమే ఈ పాఠం యొక్క ఉద్దేశం. శ్రమలోను, ప్రోత్సాహంలోను పౌలు పంచుకోవడం అనేది ప్రతీ క్రైస్తవుని వ్యక్తిగత అభివృద్ధి గనుక క్రీస్తు శరీరం భూమి మీద దేవుని ఆలయంగా నిలబడటానికి శక్తిని పొందుతుంది. ఈ సంఘ సభ్యులు సమాజం కోసం యేసు యొక్క "ఉప్పు మరియు వెలుగైయున్నారు." W. E. Vine's Greek Dictionary (గ్రీకు డిక్షనరీ) నుండి ఇంగ్లీష్‌లోకి తర్జుమా చేయబడిన గ్రీకు పదాలు మరియు నిర్వచనాలు క్రింద ఉన్నాయి.

2 కొరింథీ. 1:3. **కనికరము** చూపు తండ్రి. గ్రీకు, "ఒయిక్‌తెరియో" జాలి కలిగి యుండటం ఇతరుల ఇబ్బందులను బట్టి వేదన భావం. దేవుని పిల్లలు ఆయన సహాయం కోసం పిలిచినప్పుడు ఆయన ఆలకించి వేదనపడతాడు (1 యోహాను 5:14). **ఆదరణను** అనుగ్రహించు దేవుడు. పారాక్లెసిస్, (పారా -ప్రక్కన, కాలేఓ -పిలచుట) ఒకని వైపుకు పిలవడం. కాబట్టి, హెచ్చరిక గాని లేదా ఊరట గాని అయివుంటుంది. యేసు క్రైస్తవుల యొక్క "పారాక్లిట్" ఉత్తరవాది (1 యోహాను 2:1). దేవుని ఆత్మ క్రైస్తవులకు జీవమునిస్తుంది "మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మ చేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము" (2 కొరింథీ. 3:18).

1:4 మా **శ్రమ** అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు. *త్లిప్సిస్* (2 కొరింథీ. 7:4) ఒత్తిడిగల పరిస్థితిని బట్టి శ్రమలు లేదా వ్యక్తుల విరోధభావాలు. రోమా 5:3లో శ్రమలని ఈ మాట తర్జుమా చేయబడింది.

శక్తిగలవారమగునట్లు *డునామై*, శక్తి కలిగిన "దేవుడు మమ్మును ఏ ఆదరణతో (పారాక్లెసిస్) ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో (త్లిప్సిస్) ఉన్నవారినైనను ఆదరించుటకు (పారాక్లెసిస్) **శక్తిగలవారమగునట్లు.**"

1:5. (క్రీస్తు యొక్క) **శ్రమలు.** *పతెమ*, ఒక దాని క్రింద నుండి వెళ్లడం, అంటే కష్టం, బాధ.

**"విస్తరించుచున్నది."** *పెరిస్సెయో*, సమృద్ధిగా ఉండుట, అధికంగా ఉండుట, ఎక్కువగా కలిగియుండుట. "క్రీస్తు యొక్క శ్రమలు మాయందేలాగు విస్తరించుచున్నవో ఆలాగే క్రీస్తు ద్వారా ఆదరణయు (పారాక్లెసిస్) మాకు విస్తరించుచున్నది (పెరిస్సెయో)."

1:6 మేము శ్రమ **పొందినను.** *త్లిబొ*, బాధనొందు పరిస్థితులలో శ్రమపడటం (1:4లో ఉన్న త్లిప్సిస్‌కి ఇది మూలం). "మీ ఆదరణ (పారాక్లెసిసిస్) కొరకును."

మరియు రక్షణ. *సొటెరియా,* అనేది విడుదలను, కాపాడుటను, భద్రతను సూచిస్తుంది. "మేమాదరణ (పారాక్లెసిస్) పొందినను మీ ఆదరణ (పారాక్లెసిస్) కొరకై పొందుదుము."

**"కార్య సాధకమై."** *ఎనెర్జెవో,* ప్రభావవంతంగా (ఆపేక్షతో), శక్తిగలిగియుండుట, (ప్రభావవంతంగా) పని చేయుట.

**ఓపికతో** సహించుట. *హుపొమొనె,* మిగిలియున్న దానిక్రింద ఉండుట. సహించుట, అంటే ఒక దాని క్రింద కట్టుబడియుండుట, ధైర్యంగా మోయడం **(శ్రమలో ఉండి).** "మేము కూడ పొందుచున్నట్టి ఆ శ్రమలను *పాస్కో,* ఇంద్రియ జ్ఞానంతో అనుభవించుట లేదా తాకబడుట (సాధారణంగా బాధాకరమైనది). వాంఛ.

1:7. **"పాలివారైయున్నారని...** గనుక మిమ్మును గూర్చిన మా నిరీక్షణ స్థిరమైయున్నది." *కొయినొనాస్,* సహవాసం, పంచుకోవడం, సహకరించటం, తోడుగా ఉండటం, భాగస్వామి. "మీరు శ్రమలలో (పతెమ) ఏలాగు పాలివారైయున్నారో, ఆలాగే ఆదరణలోను (పారాక్లెసిస్) పాలివారైయున్నారని (కొయినొనాస్).

పైన చెప్పినది దేవుని నుండి క్రైస్తవులలోనికి ప్రవహించే ప్రేమ వివరణ. ఇదే ప్రేమ గుణం క్రీస్తు శరీరంలో జీవ ప్రసరణ వ్యవస్థలాగా ప్రవహిస్తుంది (రోమా 12:9-13). దేవుని పాపక్షమాపణ మరియు సహవాసం మన ప్రేమను ప్రేరేపిస్తుంది (లూకా 7:40-48). క్రైస్తవులు ఎలా "ప్రేమయందు వేరుపారి స్థిరపడి" వుంటారో అదే మన సంఘ కుటుంబములో మనం అబ్యసించే ప్రేమ (ఎఫెసీ. 3:17). ప్రేమ క్రమక్రమంగా మన వ్యక్తిత్వము మరియు శీలము యొక్క అభివృద్ధికి ఆధారంగా మారుతుంది. మన "చేతిని పైన వుంచినప్పుడు" అంటే తీసుకోవడం ఆపి ఇవ్వడం ప్రారంభించి నప్పుడు మనం ప్రేమను అభివృద్ధిపరచుకుంటున్నామని తెలుసుకుంటాము (2 కొరింథీ. 8:8). దేవుని కనికరం, ప్రోత్సాహం వలన మరియు మన "ప్రేమను జరిగించుట" వలన మాత్రమే క్రైస్తవులలో ప్రేమ అభివృద్ధిపరచ బడగలుగుతుంది. వారికి లాభాన్ని చేకూర్చాలన్న తలంపుతో ఒక వ్యక్తితో గాని లేదా ఒక ప్రజల గుంపుతో గాని మనలను మనం వ్యాపింపజేసుకొంటాము. వ్యక్తిగత ప్రయోజనం కోసం మన "స్వభావం"లో ప్రేమను అభివృద్ధిపరచుకొని దేవుని మహిమపరచుటలో దానిని అభ్యసించటం మన ఉద్దేశము. మనల్ని మనం ప్రేమించుకుని తప్పును సరిజేసు కోవాలి. మనం ప్రేమించడం లేదని కనుగొన్నట్లయితే మనలో ఏదో తప్పు వుంది మరియు అది సరిచేయబడాలి.

స్నేహితుల మధ్యప్రేమ బాహ్య ప్రతిస్పంధన మీద ఆధారపడినట్లుగా ఈ రకమైన ప్రేమ బాహ్య ప్రతిస్పంధన మీద ఆధారపడదు (గ్రీకు ఫిలియో); అంటే, ప్రస్తుత స్పంధన కోరే సహోదరప్రేమ (రోమా 5:6-8). "నశించిన దానిని వెదకి రక్షించుట" (లూకా 19:10) అనే యేసు పరిచర్యలో మనం చేరగలిగేలా దేవుని ఆదరణ సన్నిధి మనకు శక్తినిస్తుంది (1:4 చూడండి, డునామియా -శక్తి). ఇదొక శ్రమ మరియు ఆదరణ అభ్యాసము. పౌలు తిమోతికి చెప్పినట్లుగా, "క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింస పొందుదురు" (2 తిమోతి 3:12). పేతురు చెప్పిన మాటలు ఇలా వున్నాయి, "క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. శరీర విషయములో శ్రమపడినవాడు... పాపముతో జోలి యిక నేమియు లేకయుండును" (1 పేతురు 4:1). సాతాను చేత మోసపరచబడిన ప్రజలకు దేవుని రాజ్యమును ప్రకటించుటలో క్రిందివ్వబడినది ఆత్మీయ చర్యకు సంబంధించి పౌలు వ్యాఖ్యానము (2 కొరింథీ. 2:11).

> *మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనుపరచుచు ఆయనయందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించు చున్న దేవునికి స్తోత్రము. రక్షింపబడువారి పట్లను నశించువారి పట్లను మేము దేవునికి క్రీస్తు సువాసనయై యున్నాము. నశించువారికి మరణార్థమైన మరణపు వాసనగాను రక్షింపబడు వారికి జీవార్థమైన జీవపు వాసనగాను ఉన్నాము. కావున ఇట్టి సంగతులకు చాలినవాడెవడు?* *2 కొరింథీ. 2:14-16.*

"ఇట్టి సంగతులకు చాలినవాడెవడు?" అను ప్రశ్నకు జవాబు: "దేవుని ప్రేమను కలిగియున్న క్రైస్తవులు." ఈ పాఠం యొక్క వాక్య భాగంలో, పౌలు ప్రామాణిక రూపం ప్రకారం తన ప్రార్థనను ప్రారంభించాడు, కాని అతడు తరచూ చేసేలా, అతడు సరిచేయాలని కోరుతున్న సమస్యకు పరిష్కారాన్ని పరిచయం చేసాడు. అకయలోని సంఘాలను క్రీస్తు శరీరంవలె ప్రేమ బందించడం లేదు. మరియు ప్రత్యేకంగా అతడు వారి శ్రమలోను ప్రోత్సాహంలోను పాలు పంచుకోవడం నుండి మినహాయించ బడ్డాడు.

> *ఓ కొరింథీయులారా, అరమర లేకుండ మీతో మాటలాడుచున్నాను, మా హృదయము విశాలపరచబడి యున్నది. మీ యెడల మా అంతఃకరణము సంకుచితమైయుండలేదు గాని మీ అంతఃకరణమే సంకుచితమైయున్నది. మీ యెడల మాకున్న అంతఃకరణ మునకు ప్రతిఫలముగా మీరును మీ హృదయములను విశాలపరచుకొనుడి; మీరు నా పిల్లలని మీతో ఈలాగు చెప్పుచున్నాను.*
> *2 కొరింథీ. 6:11-13.*

తాను మరియు తన సువార్త బృందం ఆనందిస్తున్న శ్రమ మరియు ఆదరణ కార్యక్రమంలో సంఘం పాలు పంచుకోవాలని పౌలు కోరాడు, మరియు అతడు వారి ప్రార్థనలను కోరాడు (2 కొరింథీ. 1:7, 11). మనం 2వ కొరింథీ పత్రికలోని మొదటి ఏడు అధ్యాయాలను అధ్యయనం చేయుచుండగా, మనం ఈ నాటకీయ పరిణామాన్ని మనస్సులో ఉంచుకోవాల్సిన అవసరత ఉంది. పౌలు తన ఆసక్తి న్యాయసమ్మతమో కాదో తెలుసుకోవడానికి తీతును పంపించాడు; అయినా సరే, అతడు వ్రాసాడు, "అయినను దీనులను ఆదరించు దేవుడు తీతు రాక వలన

మమ్మును ఆదరించెను. తీతు రాక వలన మాత్రమే కాకుండ, అతడు మీ అత్యభిలాషను మీకు కలిగిన అత్యాసక్తిని మాకు తెలుపుచు, తాను మీ విషయమై పొందిన ఆదరణ వలన కూడ మమ్మును ఆదరించెను గనుక నేను మరి ఎక్కువగా సంతోషించితిని" (2 కొరింథీ. 7:6, 7).

మన వివరణాత్మక పనిలో మనం నేర్చుకున్నట్లుగా, బహుశా, పౌలుకు **తెలియదన్నట్లుగా** వ్రాస్తున్నప్పుడే వారు తనను అపొస్తలునిగా స్వీకరించియుంటారని తెలుసు. అయినా సరే, బహుశా కొరింథీయుల ఆత్మీయ బలహీనతలను ప్రయోజనాలుగా తీసుకుంటున్న ప్రజలు 2 కొరింథీ. 3:1-7:5 లో పౌలు చెప్పిన దానిని వినాల్సిన అవసరం ఉంది. అతడు పదవ అధ్యాయం నుండి పదమూడవ అధ్యాయం వరకు ఉన్న భాగంలో చేసినట్లుగా అతడు తన పత్రికలో ఈ విషయం నొద్ద "దొంగ అపొస్తలుల"ను గూర్చి స్పష్టంగా బయట పెట్టలేదు. మరలా, దయచేసి 2వ భాగం, ఐదవ పాఠాన్ని చదవండి.

మన వాక్య భాగంలో పరిశుద్ధాత్మ చేత యేసు మన కోసం సిద్ధపరచిన సూత్రాలను అర్థం చేసుకోవడమే ఈ పాఠంలో మనకున్న ఉద్దేశం. పౌలు చెప్పినట్లుగా, "ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయాలను అంగీకరింపడు." 1 కొరింథీ. 2:14. వ్యక్తిగతంగా దేవుడ్ని "కనికరము చూపు తండ్రి"గాను "సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు"గాను అంగీకరించడానికి ఈ అంశం ఇప్పుడు క్రీస్తునందు తండ్రి/కుమారులు, కుమార్తెలు అనే ఆత్మీయ సంబంధాన్ని కలిగియుండేలా క్రైస్తవులను కోరుతుంది. దేవుని ఆత్మ మనతో ఉండటానికి వచ్చెను గనుక మనం ప్రతీ ఉదయాన "అబ్బా తండ్రీ" అని అరుస్తూ మంచం మీద నుండి లేస్తాం (గలతీ. 4:6). "మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందిన" క్రైస్తవులమైయున్నాం "మనమందరము ఒక్క ఆత్మను పానముచేసిన వారమైతిమి" (1 కొరింథీ. 12:13). దేవుడు ప్రేమాస్వరూపి మరియు మనం అలాంటి వారం కాదని నమ్మే ప్రజలం; అయినప్పటికినీ, మనం ప్రేమించబడాలని కోరుకుంటాం. ఇందుకు మనం కేవలం చేయాల్సిన విషయం ఏమిటంటే-క్రీస్తునందు దేవుని సమాధానాన్ని స్వీకరించి ప్రేమలో ప్రతిస్పంధించని వారిని ప్రేమించడం ప్రారంభించాలి (రోమా 4:25; 5:1).

అవును, మన శత్రువులను క్షమించి ప్రేమించే స్థాయికి చేరే మన ఆత్మలలో మనం అభివృద్ధి పొందాలని ఆశ కలిగియుంటాం (మత్తయి 5:43-48). కాని ప్రేమించడానికి ఆశ సరిపోదు. మనం దానిని తప్పక చేయాలి. "చేయడానికున్న ఇష్టం"తో నింపబడటం ఫలితంగా ప్రేమించడం జరుగుతుంది. మన మనస్సులో నిర్ణయించుకున్న దానిని బట్టి మన ఇష్టాలను మన మనస్సు నియంత్రణ క్రిందకు తెస్తాము (1 కొరింథీ. 7:37). ప్రేమించడానికి మన మనస్సులో ఎప్పుడైతే నిర్ణయం తీసుకుంటామో, అప్పుడు చేయాలనుకొన్న మన ఇష్టం మనస్సు ఆధీనములోనికి వస్తుంది, అప్పుడు ప్రేమించడానికున్న వాంఛ నెరవేరుతుంది. "చెప్ప శక్యము కాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము" (2 కొరింథీ. 9:15). క్రైస్తవులు, దేవుని సూత్రాలలో విశ్వాసము ద్వారా నడచుటకు మన మనస్సులను సిద్ధపరచుకోవాల్సిన అవసరత ఉంది. మన మనస్సులను సిద్ధపరచుకోకపోతే మనం మారుమనస్సు పొందాల్సిన అవసరత ఉంది. మన మనస్సులో పెద్ద నిర్ణయాలు జరుగుతాయి. మన కనికరంగల తండ్రి మరియు ఆదరణ చూపించు తండ్రిని బట్టి, మనం చేయడానికున్న ఇష్టంలో మన మనస్సును నియంత్రణలో పెట్టుకోగలం. మనం ప్రేమించగలం. ఇది ఒక హేతుబద్ధమైన నిర్ణయం.

"మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయ ములలో కుమ్మరింపబడియున్నది." రోమా 5:5. మనం ఆయనకు ఆలయమైయున్నాం మరియు ఆయన మనతో జీవించుచున్నాడు, ఎందుకంటే ఆయన ఆత్మ మన శరీరాలలో మనతో పాటు ఉండటం జరుగుతుంది (1 కొరింథీ. 3:16, 17). యేసు మంచి చెడ్డల తెలివితో "ఆదాము వంటి శరీరం"లో జీవిస్తున్న సమయంలో మనకు దేవుడ్ని చూపించడం చేత యేసు శ్రమ పడినందున ఇది జరిగింది. ఆయన పరిశుద్ధమైన మరియు నీతివంతమైన జీవితాన్ని జీవించి ఆయన శరీరంలో ఉన్నప్పుడు సిలువ మరణాన్ని అనుభవించాడు (2 కొరింథీ. 5:21). సిలువపై క్రీస్తు పడిన శ్రమ మరియు ఆయన కార్చిన రక్తం మనల్ని మన క్రొత్త జన్మలో శుద్ధుల్ని చేసింది. ఆయన త్యాగమందలి మన విశ్వాసం మనల్ని విశ్వాసం ద్వారా నీతిమంతులుగా చేయడంలో శుద్ధుల్ని చేస్తుంది -గనుక దేవుడు మనకు "ఆదరణను అనుగ్రహించు దేవుడు"గా ఉండగలడు. మనం దేవునితో సమాధానాన్ని కలిగియున్నాం. "ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో" నడిచెదము (1 యోహాను 1:5). పైన చెప్పబడిన దానియందున్న మన విశ్వాసం దేవుడు మన శ్రమలన్నిటిలో మనకు ఆదరణ కలిగించేలా అనుమతిస్తుంది.

మనకు బాధ కలిగించే శ్రమలలో "దేవుడు మన పక్షమున ఉన్నాడు" అనే భావాన్ని మరియు క్రీస్తు శ్రమను గూర్చిన తీక్షణమైన జాగ్రత్తతో కూడిన విశ్వాస కవచం దీనంతటిని సాధ్యపరిచింది, మనం మన శ్రమలో ఆనందించేలా అది సాధ్యపరిచింది. మనం దైవ భక్తిలో నీతిని జరిగిస్తాం (1 తిమోతి 6:11-16). పౌలు తిమోతికిచ్చిన సందేశమే క్రైస్తవులందరి కొరకు మన వాక్య భాగంలో నమోదు చేయబడింది. ఇతరులకు సేవ చేసే పనిలో ఉన్న బాధంతయు కేవలం పౌలుకు మరియు బహుశ కొంత మంది ఇతర ప్రత్యేకమైన క్రైస్తవులకే అని మనం కారణం చెప్పడానికి ప్రయత్నించే ప్రమాదం ఉంది, గనుక ఇది మన ఆత్మీయ అభివృద్ధి కార్యక్రమం అని మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. కార్యక్రమం ఉండకపోతే, అభివృద్ధి ఉండదు; అభివృద్ధి లేకపోతే మన జీవితాలు మహిమ నుండి అధిక మహిమకు వెళ్లే అవకాశం ఉండదు. ఆదాము,

హవ్వ నిబంధనను అతిక్రమించిన తర్వాత "ఆదాము నందు" నొప్పిలేని జీవితాన్ని జీవించడానికి చేసే యత్నం ఒక కల్పిత కథ అవుతుంది. జీవితం సులువైనది కాదు. ఆదాము హవ్వలు ఎరిగినవారుగా మారారు. ఆ విధముగా వారు శ్రమ పొందుట ద్వారా ఏది మంచో, ఏది చెడో తెలుసుకోవలసి ఉంది. నేర్చుకోవడం అనేది తేలికైన పని కాదు (హెబ్రీ. 5:14). చాలా సందర్భాలలో సమస్య చుట్టూ తిరుగుతూ పని చేసే కంటే ఆ సమస్యను సరి చేయడాని పడే శ్రమ అనుభవంచడమే తక్కువ నొప్పిగా ఉంటుంది. మనలో క్రుంగిన దానిని గూర్చిన సమస్యతో మనం సంబంధం కలిగిఉంటాము. ఒక దాని తర్వాత ఒకటిగా వచ్చేది ఏంటంటే శ్రమ మరియు ఆదరణ. ఇప్పుడు పని చెయ్యండి తర్వాత విశ్రాంతి తీసుకోండి (హెబ్రీ. 4:9, 10).

అపొస్తలునిగా ఎంచుకోబడిన పౌలు ఖచ్చితంగా మనం కలిగియుండని కొన్ని భాధ్యతలను కలిగియున్నాడు; అయినప్పటికి, అతడు తన జీవితంలో చేర్చుకున్న జీవిత సూత్రాలు మనం జీవించే సూత్రాలై ఉన్నాయి. అతడు చెప్పినట్లుగా; "నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి" (1 కొరింథీ. 11:1).

మన వాక్య భాగం నుండి మనం గ్రహించాల్సిన సంగతి ఏమిటంటే శ్రమ మరియు ఆదరణ అనేవి క్రైస్తవ్యంలో విడదీయబడలేవని గ్రహించడమే. వాస్తవానికి, మనం గనుక జంతు జీవిత స్థాయి కంటే ఎక్కువ అభివృద్ధి చెందితే, అవి మానవులైన మనందరి జీవితాలలో నుండి వీడదీయబడలేవు. దీనిని పిల్లల్లో గుర్తించడానికి తల్లిదండ్రులు తరచూ త్వరపడతారు. దేవుని సంఘం అనేది దేవుని కుటుంబమై వుంది. ఆయన కుటుంబంలో పని చేస్తున్న సూత్రాలు ఒక ఆరోగ్యకరమైన మానవ కుటుంబం అధ్యయనం చేయడం వలన స్పష్టంగా అర్థం చేసుకోబడతాయి. ఆరోగ్యవంతులైన పిల్లలు తమ జీవితాలలో శ్రమ మరియు ఆదరణ అనేవి ఎలా సహజీవనం చేస్తాయో తెలుసుకుంటారు. వారు వాటిని ఇష్టపడక పోవచ్చు, కాని వారు సూత్రాన్ని అంగీకరిస్తారు. వాస్తవానికి, అభివృద్ధి చెందడంలో పరిపక్వతగల ప్రజలు, శ్రమ తరచుగా ఓదార్పు క్రమానికి ముందు పోతుందని తెలుసుకొంటారు (అంటే, వాదార్పుకు ముందు శ్రమ ఉంటుంది). శ్రమను తప్పించుకోవాలని ప్రయత్నించే ప్రజలు కొద్దిపాటి ఆదరణతో చాలా ఎక్కువ శ్రమలో చిక్కుబడతారు.

తనకు పిల్లలుగా ఉండాలని సృష్టించిన ప్రజల చేత యేసుక్రీస్తు దూషించబడిన సమయంలో దేవుడు చూచి శ్రమ పొందాడు. దారి తప్పిన తన తండ్రి పిల్లల కోసం దేవుని చిత్తాన్ని బోధించిన సమయంలో యేసు శ్రమ పొందాడు. దేవుడు ఆదరణ అనుగ్రహించు తండ్రైయున్నాడు గనుక యేసు సిలువ శ్రమను అనుభవించాడు. ఆయన నశించుచున్న వారి కోసం జాలిపడుతున్నాడు, అలాగే అభివృద్ధి చెందుతున్నప్పుడు మనం శ్రమననుభవిస్తున్న సమయంలో ఆయన పిల్లలమైన మన కోసం ఆయన జాలి పడుతున్నాడు. "అందరియెడల కరుణ చూపవలెనని, దేవుడు అందరిని అవిధేయతా స్థితిలో మూసివేసి బంధించియున్నాడు" (రోమా 11:32). ఆయన సమస్త ఆదరణ అనుగ్రహించే దేవుడు. మనం దుఃఖపడినప్పుడు ఆయన మనల్ని ఊరడించాలని కోరుతున్నాడు. ఆయన తన ఆత్మ చేత నమ్మకస్థులైన క్రైస్తవులతో నిలిచియుంటాడు. దేవుడు అడిగేదంతా ఏమిటంటే, మనం యేసు శ్రమను జ్ఞాపకం చేసుకుని ఆదరణ కొరకై శ్రమ సూత్రాన్ని ఆశతో పని చేయనివ్వాలి. ఆదరణ కావాల్సిన ఇతరులకు సంఘం నుండి ఆదరించు సూత్రం విస్తరించబడేలా పౌలు సంఘ సభ్యుల్ని ప్రోత్సహించాడు.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఈ పాఠం కొరకైన వాక్య భాగం పట్ల ఒక స్పష్టమైన అవగాహనను ప్రస్తుత లోక సంస్కృతి ఎందుకని గట్టిగా కోరుతుంది?
2. శక్తులను వివరించండి; అంటే, శక్తి మూలాన్ని మరియు ఈ పాఠం కొరకైన వాక్య భాగంలో ఉన్న దాని లాభాలను వివరించండి.
3. 4వ భాగంలో, మూడవ పాఠంలో "కొయినోనియా" అనే గ్రీకు పదం దాని మూలాన్ని "పంచుకోవడం" అనే పదంలో ఎలా కలిగియుందో మనం అర్థం చేసుకున్నాం. వాక్యభాగంలోని కార్యానికి "పంచుకోవడం" అనేది ఎలా సంబంధించిందైయుంది?
4. సహనం అనేది ఈ వాక్య భాగంలోని మాటలకు ఎలా సరిపోతుంది?
5. "కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు" అని దేవుని గూర్చి పౌలు చెప్పున్న ఉపోద్ఘాతం పట్ల ఒక వ్యక్తి తన విశ్వాస ద్వారం తెరవక ముందు ఆ వ్యక్తి తప్పకుండా అనుభవించాల్సిన కొన్ని ముందు అవసరతలు ఏమిటి?
6. ఒక క్రైస్తవుడు నిజంగా దేవునివలె ఉండటానికి నిర్ణయించుకున్నప్పుడు, తన ఆత్మీయ అభివృద్ధి కార్యక్రమంలో తప్పకుండా ప్రవేశపెట్టవలసిన గురి ఏమిటి?
7. తిరిగి ప్రేమను చూపని ఒకని ప్రేమించడానికి సంబంధించి ఒక క్రైస్తవుని మనస్సు, ఇష్టం మరియు తన ఆశ ఏమైయుంటుందో వివరించండి?
8. వాక్య భాగంలో ఉన్న ఆదరణ నిర్వచనం ప్రకారం, ఒక వ్యక్తిని ఆదరించడానికి దేవుడు ఆ వ్యక్తికి ఎంత దగ్గరగా వస్తాడు?
9. ఈ వాక్య భాగాన్ని గూర్చి ఒక క్రైస్తవుని అవగాహన కోసం ఒక సామాన్యమైన కుటుంబంలోని జీవితం మాదిరి ఎలా అవుతుంది?
10. దేవుడు "కనికరము చూపు తండ్రి" అనే వాస్తవం సిలువపై యేసు శ్రమకు ఎలా సంబంధించిందై వుంది?